దశ దిశ

దినఫలం

సెప్టెంబర్ 24, 2022

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

సమయం బాగుంది. అనుకున్న పనులు పూర్తవుతాయి. ఆదాయం పరవాలేదు. ఆరోగ్యానికి ఢోకా లేదు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. సంతానం నుంచి శుభవార్తలు వింటారు. వ్యాపారంలో శ్రద్ధ అవసరం. వృత్తిలో రాణిస్తారు. ఆర్థిక లావాదేవీలు పెట్టుకోవద్దు. విద్యార్థులు తేలికగా పురోగతి సాధిస్తారు. స్నేహితురాలితో షికార్లు చేస్తారు.

వృషభం (కృత్తిక 2,3,4, రోహిణి, మృగశిర 1,2)

వ్యక్తిగత సమస్య ఒకటి పరిష్కారమవుతుంది. ఉద్యోగానికి, ఆదాయానికి సంబంధించి శుభ వార్తలు వింటారు. ఆరోగ్యం పరవాలేదు. ఆర్థిక లావాదేవీలు జరుపుతారు. కుటుంబ సభ్యులతో కాలక్షేపం చేస్తారు. ఎవరితోనూ వాదనలకు దిగవద్దు.ఆకస్మిక ధనలాభానికి అవకాశం ఉంది. స్నేహితురాలితో విహార యాత్ర చేస్తారు. విద్యార్థులకు బాగుంది.

మిథునం (మృగశిర 3,4, ఆర్ద్ర, పునర్వసు 1,2,3)

ఇంటా బయటా ఒత్తిడి ఉంటుంది. ఉద్యోగంలో అధికారుల నుంచి వేధింపులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఆదాయం నిలకడగా ఉంటుంది. స్వల్ప అనారోగ్య సూచనలున్నాయి. సంతానం నుంచి శుభవార్తలు వింటారు. కొత్త స్నేహితులు పరిచయమవుతారు. విద్యార్థులు ఎంతగానో కష్టపడాల్సి ఉంటుం. స్నేహితురాలి మీద భారీగా ఖర్చు చేస్తారు.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

మిత్రులకు ఆర్థికంగా సహాయం చేస్తారు. ఉద్యోగ, వివాహ ప్రయత్నాలకు సమయం అనుకూలంగా ఉంది. పలుకుబడిగలవారితో పరిచయాలు ఏర్పడతాయి. ఆదాయం పెరుగుతుంది. శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఆలయాలకు వెడతారు. జీవిత భాగస్వామితో వాదనకు దిగవద్దు. విద్యార్థులు పురోగతి సాధిస్తారు. స్నేహితురాలితో కాలక్షేపం చేస్తారు.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1)

ఒక సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. ఆదాయానికి, ఉద్యోగానికి సమస్య లేదు కానీ, పెళ్లి ప్రయత్నాలు ముందుకు వెళ్లవు. తలచిన పనులు నెరవేరుతాయి. విద్యార్థులు బాగా కష్టపడాల్సి ఉంటుంది. రియల్ ఎస్టేట్ వారికి బాగుంది. విదేశాల్లో ఉన్న సంతానం నుంచి శుభవార్తలు వింటారు. ఆరోగ్యం జాగ్రత్త. స్నేహితురాలు బిజీ అయిపోతుంది.

కన్య (ఉత్తర 2,3,4, హస్త, చిత్త 1,2)

అదృష్ట యోగం పట్టే అవకాశం ఉంది. అన్ని విధాలా సమయం అనుకూలంగా ఉంది. కొత్త ఉద్యోగానికి ప్రయత్నాలు ప్రారంభించవచ్చు. చిన్ననాటి స్నేహితులు పలకరిస్తారు. అనుకోకుండా ఆదాయం పెరుగుతుంది. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. కామర్స్ విద్యార్థులకు సమయం బాగుంది. స్నేహితురాలితో సరదాగా కాలక్షేపం చేస్తారు.

తుల (చిత్త 3,4, స్వాతి, విశాఖ 1,2,3)

అనుకున్నవి అనుకున్నట్టుగా జరగకపోవచ్చు. ఆదాయం, ఆరోగ్యం నిలకడగా ఉంటాయి. ఇల్లు కొనాలన్న ఆలోచన చేస్తారు. రావాల్సిన డబ్బు అనుకోకుండా చేతికి అందుతుంది. పెళ్లి సంబంధం కుదరవచ్చు. విద్యార్థులు కష్టపడాల్సి ఉంటుంది. తల్లితండ్రులలో ఒకరి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుం. స్నేహితురాలితో కలిసి విందులో పాల్గొంటారు.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

ఆరోగ్య సమస్య ఉత్పన్నం కావచ్చు. ఉద్యోగం మారడానికి చేసే ప్రయత్నం ఫలించకపోవచ్చు. పెళ్లి ప్ర యత్నాలు కూడా అంతగా అనుకూలంగా ఉండవు. అనవసర ప్రయాణాల మీద బాగా ఖర్చవుతుంది. స్నేహితులతో కాలక్షేపం చేస్తారు. విదేశాల్లో ఉన్న సంతానం నుంచి శుభవార్త వింటారు. ఎవరితోనూ వాదనలకు దిగవద్దు. విద్యార్థులకు పరవాలేదు.

ధనుస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

అనుకోకుండా అదృష్టం పడుతుంది. ఉద్యోగం మారాలనే ప్రయత్నం ఫలిస్తుంది. ఆదాయం నిలకడగా ఉంటుంది. కొద్దిగా ఆలస్యమైనా పనులు పూర్తవుతాయి. బంధుమిత్రుల రాకపోకలు ఉంటాయి. విద్యా ర్థులకు బాగా అనుకూలంగా ఉంది. పెళ్లి సంబంధం కుదిరే అవకాశం ఉంది. స్నేహితురాలితో సరదాగా తిరుగుతారు. ఆరోగ్యం జాగ్రత్త.

మకరం (ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం, ధనిష్ఠ 1,2)

నమ్మినవారు మోసం చేసే అవకాశం ఉంది. ఆదాయానికి, ఉద్యోగానికి ఢోకా లేదు. శ్రమ మీద పనులు పూర్తవుతాయి. శుభవార్తలు వింటారు. బంధుమిత్రుల సహాయ సహకారాలు అందుతాయి. ఆకస్మిక ప్రయాణాలు తప్పకపోవచ్చు. విద్యార్థులు బాగా కష్టపడాల్సి ఉంటుంది. ఆరోగ్యం జాగ్రత్త. స్నేహితురాలి కి విందు ఇస్తారు. హామీలు ఉండవద్దు.

కుంభం (ధనిష్ఠ 3,4, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3)

ఉద్యోగంలో బాగా ఒత్తిడి పెరుగుతుంది. ఆదాయం నిలకడగా ఉంటుంది. వ్యాపారంలో పెట్టుబడులు పెట్టడానికి ఇది సమయం కాదు. శ్రమ మీద పనులు పూర్తవుతాయి. సమీప బంధువుల్లో ఒకరి ఆరో గ్యం ఆందోళన కలిగిస్తుంది. విద్యార్థులు శ్రమ పడాల్సి ఉంటుంది. స్నేహితురాలితో షికార్లు చేస్తారు. కొద్దిగా డబ్బు నష్టపోతారు.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

కొత్త నిర్ణయాలు తీసుకోవడానికి ఈ రోజు అన్ని విధాలా అనుకూలంగా ఉంది. ఆశించినంతగా ఆదాయం పెరుగుతుంది. పెళ్లి ప్రయత్నాలు కలిసి వస్తాయి. బంధువులు, స్నేహితులు ఆప్యాయంగా పలకరిస్తారు. దూర ప్రాంతంలోఉన్న సంతానం నుంచి శుభవార్తలు వింటారు. విద్యార్థుల మీద ఒత్తిడి పెరుగుతుంది. స్నేహితురాలితో సరదాగా షికార్లు చేస్తారు.